


గురువారం 1 జనవరి 2026 | పేజీలు : 10



# నూతన సంవత్సరానికి స్వాగతం పలుకాలి. కానీ 31 వ రాత్రి హద్దు మీరితే కఠిన చర్యలు

**కంగ్టి:కల్హే ర్. 31. డిసెంబర్ ట(ప్రజా జ్యోతి** నూతన సంవత్సర వేడుకల సందరరేగా హద్దు ఎవరైనా యువయువకులు ఎలాంటి వారైనా హద్దులు మీరితే అలాంటి వారిపై చట్టరీత్య చర్యలు ఉంటాయి. ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తప్పవని కంగ్టి సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. సర్కిల్ పరిధిలో ఎవరైనా మద్యం సేవించి అసాంఘికంగా ప్రవర్తిస్తే, స్కూళ్లు, దేవాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల్లో మద్యం సేవించినా, రోడ్లపై కేకులు కట్ చేస్తూ న్యూసెన్స్ స ృష్టించినా, డీజేలు ఏర్పాటు చేసి శబ్ద కాలుష్యం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా 31వ తేదీ రాత్రి ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు చోట్ల డ్రంకన్ డ్రైవింగ్ చెకింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని పేర్కొన్నారు. ఒక రోజు ఆనందం కోసం జీవితాన్ని ప్రమాదంలో పెట్టుకోవద్దని, యువత బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సీఐ విజ్ఞప్తి చేశారు. శాంతియుతంగా, చట్టాల పరిరక్షణలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని కోరారు.

## నూతన సంవత్సరం పేరిట మోసాలు.. తస్మాస్ జాగ్రత్త



**కల్హే ర్. 31. డిసెంబర్ ట(ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ గ్రామ ప్రజలకు పోలీస్ శాఖ వారు హెచ్చరిక!న్యూ ఇయర్ పేరిట సైబర్ నేరగాళ్లు మోసం చేసే అవకాశం ఉందని, జాగ్రత్తగా ఉండాలని కల్హేర్ ఎస్ఐ రవి గౌడ్ సూచించారు. సైబర్ నేరగాళ్లు పంపించే ఏపీకే ఫైల్స్, న్యూ ఇయర్ గిఫ్టుల పేరిట పంపే అనవసరమైన లింకులు ఓపెన్ చేయవద్దని తెలిపారు. అలాగే నూతన సంవత్సరాన్ని పురస్కరించు కొని యువతి యువకులు నాయకులు ప్రజా నాయకులు ఒకరికి ఒకరు నూతన సంవత్సర కాలం చెప్పుకుంటూ ఆనంద ఉత్సవాలు జరుపుకోవాలని మద్యం సేవించి వీధుల లో శబ్దాలు. డిజె సౌండ్ వంటి చర్యలు వలన ప్రజలకు గాని ఇబ్బందులు కలిగించింది అలాంటి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటాం

# 9 చెరువులనుండి సాగునీరు అందించేందుకు నిర?యం





## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 31 : జిల్లాలో 500 ఎకరములకు పై బడి ఆయకట్టు ఉన్న 9 చెరువుల నుంచి పంటలకు సాగునీరు అందించేందుకు నిర?యం తీసుకున్నట్టు. అలాగే సింగూరు ప్రాజెక్టు మరమ్మత్తుల ద ృశ్య వనదుర్గ ప్రాజెక్టు ఆయకట్ట పరిధిలో నీళ్ల విడుదల ఉండదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని మీనీ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఇరిగేషన్ అడ్వైజరి బోర్డ్, సాగునీటి శాఖ అధికారుల తో సమావేశంలో నిర్వహించడం జరిగిందిఈ సందరరేగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రబి 2025 - 26 సంవత్సరానికి గాను జిల్లాలో గల 500 ఎకరములకు పై బడి ఆయకట్టు ఉన్న 9 చెరువుల నుండి పంటలకు నీరు విడుదలకై చర్చించి నిర?యించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ తెలిపారు.

**ఇందుకుగాను తొమ్మిది చెరువులు....**

పెద్ద చెరువు కొముటూరు మెదక్,హైదర్ చెరువు నార్లాపూర్ గ్రామం నిజాంపేట్ మండల్ ,రాయరావూ చెరువు నర్సాపూర్, దేవతల చెరువు వెల్దుర్తి ,హాల్దీ వావ్ ప్రాజెక్టు హకీంపేట్ గ్రామం వెల్దుర్తి మండల్ ,పెద్ద చెరువు అంబాజీపేట గ్రామం చిన్న శంకరంపేట మండలం, మసానుపల్లి చెరువు కుసంగి, టేక్మాల్ మండల్,పెద్ద చెరువు చిన్న చెరువు టేక్మాల్ మండల్ ,పెద్ద చెరువు తూప్రాన్ లలోనీ ఆయకట్టు పరిధిలో గల 4,200 ఎకరాలకు సాగు నీరు విడుదల చేయబడుతుం దన్నారు. ఈ సందరరేగా నర్సాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి సునీత లక్ష్మారెడ్డి ఘన్ పూర్ ఆయకట్ట పరిధిలోని కుల్చారం మండలం రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు వినతి పత్రం అందించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎప్పుడు లాగే ఈ సంవత్సరం కూడా ఘనపూర్ ఆయకట్టుకు నీళ్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వం ద ృష్టికి తీసుకువెళ్లాలని జిల్లా కలెక్టర్లు కోరారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ నదుర్గ ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోగల నాలుగు మండలలు పాపన్నపేట్, కొల్చారం, మెదక్, హవేలీ ఘనపూర్, లలో గల ఆయకట్టుకు ఈ రబి 2025- 2026 కు గాను నీటి విడుదల చేయలేకపోతు న్నామని తెలిపారు.

సింగూరు ప్రాజెక్టు మరమ్మతులను ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి, భవిష్యత్తులో సాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నందున ఘనపూర్ ప్రాజెక్టు ఆయకట్టు రైతులు గమనించి సహకరించగలరని విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్( ప్రజాజ్యోతి) డిసెంబర్ 31: పాపన్నపేట మండలంలోని లక్ష్మీ గ్రోమోర్ కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందరరేగా కేంద్రంలో నిల్వ ఉన్న ఎరువులు, విత్తనాల స్టాక్ వివరాలను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఎరువుల నాణ్యత, నిల్వ విధానం, విక్రయ ధరలు ప్రభుత్వం నిర?యించిన విధంగా ఉన్నాయా లేదా అన్న అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఎరువులు సకాలంలో అందించాలని, అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులు ఎవరైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. యూరియా కోసం రైతులు ఎవరు ఆందోళన చెందొద్దనీ,రైతులకు సరిపడా యూరియా ప్రభుత్వం అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. జిల్లాలో ఉన్న అన్ని ఫర్టిలైజర్ దుకాణాల్లో యూరియా అందుబాటులో ఉందన్నారు.

అక్టోబర్ 2025 జనవరి 26 సంవత్సరానికి మన జిల్లాకు 12,000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరముంటుందని రాష్ట్రానికి ప్రతి పాదానాలు పంపామన్నారు.

డిసెంబర్ 30 నాటికి మెదక్ జిల్లాకు 12663 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందను తెలిపారు. 8000 మెట్రిక్ టన్నుల యూరియా రైతులు ఇప్పటివరకు కొనుగోలు చేయడం కూడా జరిగిందనీ, ఇంకా జిల్లాలో 4000 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది. జిల్లాలో మన అవసరానికి మించి యూరియా జనవరి కి కూడా రాబోతుందనీ రైతులు గమనించాలన్నారు. రైతులు యూరియా దొరకదేమోనని ఆందోళన చెందవలసిన అవసరం లేదనీ అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామ అభివృద్ధికి షాదుల్ బాబా ఆశీస్సులు ఇవ్వు సర్పంచ్ ప్రతాప్ రెడ్డి

నారాయణఖేడ్ డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలోని తుర్కపల్లి గ్రామ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి షాదుల్ బాబా దర్గాను బుధవారం దర్శించుకున్నారు.
సర్పంచ్ ఎన్నికల సందరరేగా పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు ప్రతాప్ రెడ్డి సర్పంచ్ గెలవడంతో ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో దర్గా ముక్కును తీర్చుకున్నారు. గ్రామస్తులు సుఖా సంతోషంతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఉద్దేశంతో తన మొక్కును కార్యకర్తల ఆధ్వర్యంలో తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దత్త గౌడ్, మాజీ ఉప సర్పంచ్ సాతిని మల్లేశం, నరసింహారెడ్డి, అంజా గౌడ్, జ్ఞానేశ్వర్,గ్రామ పెద్దలు, ఈదిగ సంబంధించిన పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నేల ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన

### జక్కపల్లి మోడల్ స్కూల్‌లో 'స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాం'



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** విద్యార్థి దశ నుంచే వ్యవసాయంపై మక్కువ పెంచడంతో పాటు, రైతులకు శాస్త్రీయ సాగుపై అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాం' బుధవారం నర్సాపూర్ మండలంలోని జక్కపల్లి మోడల్ స్కూల్‌లో వ్యవసాయ శాఖ మరియు విద్యా శాఖల సమన్వయంతో కార్యక్రమం కొనసాగింది. ఈ పథకంలో భాగంగా విద్యార్థులు తమ సమీప పొలాల నుండి మట్టి నమూనాలను సేకరించి, వాటిని పరీక్షించి ఫలితాలను రైతులకు అందజేయాగా, ఏ నేలలో ఏయే పోషకాలు ఉన్నాయి, ఏ పంటకు ఏ రకమైన ఎరువులు వాడాలి అనే విషయం రైతులకు స్పష్టంగా తెలుస్తుంది. ఫలితంగా సాగు ఖర్చు తగ్గి, దిగుబడి పెరిగే అవకాశం ఉంటుందని అధికారులు వివరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కేవీకే తునికి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ నల్కర్, శాస్త్రవేత్త డాక్టర్ ప్రతాపరెడ్డి విద్యార్థులకు ప్రత్యక్షంగా శిక్షణ ఇచ్చారు. పొలంలో మట్టిని ఏ విధంగా సేకరించాలి, నేల స్వభావాన్ని ఎలా గుర్తించాలి అనే అంశాలను వివరించారు. నేటి తరం విద్యార్థులు మట్టి ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండటం దేశ భవిష్యత్తుకు చాలా అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు సంధ్యారాణి, మండల వ్యవసాయ అధికారి దీపిక, వ్యవసాయ విస్తరణ అధికారులు మోహన్, తేజస్విని, పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ, బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత






## న్యాయవాది స్వరూప రాణి

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)**
పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు కంకణబద్ధులై సమాజానికి సూర్తేనివ్వాలని, అదేవిధంగా బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని లీగల్ సర్వీస్ న్యాయవాది స్వరూప రాణి పిలుపునిచ్చారు. జాతీయ, రాష్ట్ర మరియు మెదక్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాల మేరకు, నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎం. హేమలత మార్గదర్శకత్వంలో.. బుధవారం నర్సాపూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న మండల విద్యాధికారి తారా సింగ్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సాయిరాం, మరియు ప్రధానోపాధ్యాయులు విటల్ మాట్లాడుతూ.. పర్యావరణ సమతుల్యత కోసం విద్యార్థులు తమ జన్మదినం రోజున కనీసం ఒక



మొక్కనైనా నాటాలని కోరారు. ఆ మొక్కలను సంరక్షించి వృక్షాలుగా మార్చితే, అవి ప్రాణవాయువును అందించి మానవ మనుగడకు తోడ్పడతాయని వివరించారు.

### బాల్య వివాహం.. చట్టరీత్యా నేరం

చిన్న వయసులోనే బాలికలకు వివాహాలు చేయడం వల్ల వారి చదువు ఆగిపోవడమే కాకుండా భవిష్యత్తు అంధకారమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఎక్కడైనా ఇటువంటి సంఘటనలు జరిగితే వెంటనే అధికారులకు సమాచారం అందించి, బాలికల విద్యను ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో నర్సాపూర్ బీట్ ఆఫీసర్ గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు సామ్య నాయక్, ఉపాధ్యాయులు, లీగల్ సర్వీస్ సిబ్బంది ఆంజనేయులు, అరుణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్‌లో ద్వితీయ స్థానం

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన ప్రభాకర్ గౌడ్‌కు జిల్లా ఎస్పీ సన్మానం

మెదక్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 31 : కరీంనగర్‌లో నిర్వహించిన 12వ రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో మెదక్ జిల్లా పోలీస్ విభాగానికి చెందిన ప్రభాకర్ గౌడ్ ద్వితీయ స్థానం సాధించి, జైపూర్‌లో జరగనున్న జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు అన్నారు. ఈ సందరరేగా ప్రభాకర్ గౌడ్‌ను జిల్లా పోలీస్ కార్యాలయంలో శాలువాతో సన్మానించి మొక్కను అందజేశారు.
ఈ సందరరేగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, విధి నిర్వహణలో నిబద్ధతతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చాటడం అభినందనీయమని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ క్రమశిక్షణ, కఠిన సాధనతో రాష్ట్ర స్థాయి పోటీల్లో మెరుగైన ఫలితాలు సాధించడం ఇతర సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తుందని



అన్నారు. పోలీస్ విధుల బాధ్యతలతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ క్రీడల్లో ముందుకు సాగడం వల్ల మానసిక, శారీరక దృఢత్వం పెరుగుతుందని తెలిపారు.
రాష్ట్ర స్థాయిలో సాధించిన ఈ విజయం జాతీయ స్థాయిలో మరింత ప్రతిభ కనబర్చేందుకు దోహద పడుతుందని ఎస్పీ ఆశాభావం వ్యక్తం చేశారు. జైపూర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో మెదక్ జిల్లా పోలీస్ విభాగానికి మంచి పేరు తీసుకురావాలని ప్రభాకర్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీ రంగా నాయక్, ఆర్ఐ శైలందర్, ఎస్‌బీ సీఐ సందీప్ రెడ్డి, అథ్లెటిక్స్ కోచ్ మధుసూధన్, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రభాకర్ గౌడ్‌కు అభినందనలు తెలిపారు.



## మహిళల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం సర్పంచ్ సంగమేశ్వర్ పాటిల్

**నారాయణఖేడ్ డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి)**
మహిళల అభివ ృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం అని సర్పంచ్ సంగమేశ్వర్ పాటిల్ తెలిపారు. సంగారెడ్డి జిల్లా మానూర్ మండలంలోని తో ర్నాల గ్రామంలో బుధువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్బంగ సర్పంచ్ సంగమేశ్వర్ పాటిల్ మాట్లాడుతూ....
రాష్ట్ర ప్రభుత్వ%శీ% మహిళ ల సాధికారతపై ద ృష్టి సాధించిందని తెలిపారు. ఈ క్రమంలో వారి మేలు కోసం ప్రత్యేక సంక్షేమ, అభివ ృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. అందుకోసమే తాజాగా 'ఇందిరమ్మ చీరల పంపిణీ'కి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమం లో
ఉప సర్పంచ్ ఆంబోజి, మాజీ సర్పంచ్ సంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున్ పాటిల్, గ్రామ కార్యదర్శి సంగీత,గ్రూప్ లీడర్ నర్సమ్మ,ఉపాధి హామీ మెట్టు కె నర్సింలు, కేకే నర్సింలు, హఫెజ్, చల్ల నిజె%శీ%దర్ రెడ్డి, హెూటర్ శివరాజ్, సంతోష్ రెడ్డి, గ్రూప్ మహిళలు, గ్రామ పెద్దలు భారీ మొత్తం లో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తుల మరణం బాధాకరం కుటుంబాలను పరామర్శిస్తున్నా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ

**నారాయణఖేడ్ డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా**
నారాయణఖేడ్ మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన
అవిటి నర్సింలు, జిన్నా మల్లేష్, జిన్నా మహేష్, లు నర్సాపూర్ గ్రామ శివారులో 3 రోజుల క్రితం రోడ్డు ప్రమాదలో వశాత్తూ బైక్ పై నుండి పడి మరణించడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధువారం వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వాళ్లకు దైర్యంగ ఉండాలని, అండగ ఉంటానని తెలిపారు.
ఈ కార్యక్రమం లో సర్పంచ్ హనుమంతు,మాజీ ఎంపీటీసీ శ్రీను పటేల్, మాజీ సర్పంచ్ రవీందర్, గుండు తండా బాపు రావు, నాయకులు దస్తగిర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సౌలభ్యమే ప్రథమం

**-పటాన్ చెరు కేంద్రంగా నూతన ఏసీపీ కార్యాలయం ఏర్పాటు చేయాలి**

**-పోలీస్ స్టేషన్ ల విభజన ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉండాలి.**

**-డీజీపీ శివధర్‌రెడ్డిని కోరిన పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి.**

**-సానుకూలంగా స్పందించిన డీజీపీ.**

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి**
ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా గుర్తింపు పొందిన పటాన్ చెరు నియోజకవర్గంలో పోలీస్ పరిపాలన ప్రజలకు మరింత చేరువ కావాల్సిన అవసరం ఉందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. శరవేగంగా అభివ ృద్ధి చెందుతున్న ఈ ప్రాంతంలో చేపడుతున్న నూతన పోలీస్ స్టేషన్ ల విభజన ప్రక్రియను ప్రజల అవసరాలు, స్థానిక పరిస్థితులు, పరిపాలనా సౌలభ్యాలను ద ృష్టిలో ఉంచుకొని పునఃపరిశీలించాలని రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డిని ఎమ్మెల్యే కోరారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి డీజీపీతో భేటీ అయి కీలక అంశాలను ప్రస్తావించారు.



పటాన్ చెరు నియోజకవర్గం పారిశ్రామిక, వాణిజ్య, నివాస ప్రాంతాల సమూహం తెలంగాణలోనే అత్యంత వేగంగా అభివ ృద్ధి చెందుతున్న నియోజకవర్గంగా ఎదుగుతోంది. వేలాది పరిశ్రమలు, దేశవిదేశీ కంపెనీలు, లక్షలాది కార్మికులు, ఉద్యోగులు ఈ ప్రాంతంలో నివసిస్తూ పనిచేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పోలీస్ వ్యవస్థ ప్రజలకు మరింత సులభంగా అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి డీజీపీ ద ృష్టికి తీసుకెళ్లారు.
ప్రధానంగా పటాన్ చెరు నియోజకవర్గ కేంద్రంగా పనిచేయాల్సిన ఏసీపీ కార్యాలయాన్ని 'ఆర్‌సీ పురం' పేరుతో రామచంద్రపురం కేంద్రంగా ఏర్పాటు చేయడం వల్ల స్థానిక ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. కేసుల విచారణ, పరిపాలనా పనులు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పటాన్ చెరు ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.
పటాన్ చెరు పట్టణంలో జాతీయ రహదారికి ఆనుకొని ప్రజలందరికీ సులభంగా చేరుకునే విధంగా అత్యాధునిక సౌకర్యాలతో 40 వేల చదరపు అడుగుల విస్తీర?ంలో డీఎస్పీ భవన నిర్మాణానికి ఇటీవలే శంకుస్థాపన జరిగిందని, పనులు వేగంగా కొనసాగుతున్నాయని డీజీపీకి వివరించారు. ఇంత పెద్ద భవనం అందుబాటులో ఉన్న నేపథ్యంలో 'పటాన్ చెరు పేరుతోనే నూతన ఏసీపీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.
అలాగే పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని కొల్లూరు పోలీస్ స్టేషన్‌ను నార్సింగి ఏసీపీ కార్యాలయం పరిధిలోకి చేర్చడంపై ఎమ్మెల్యే అభ్యంతరం తెలిపారు. రామచంద్రపురం ఏసీపీ పరిధిలోని చందానగర్ పోలీస్ స్టేషన్‌కు బదులుగా కొల్లూరు పోలీస్ స్టేషన్‌ను చేర్చితే పరిపాలనా పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని, పోలీస్ వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని సూచించారు. 'మినీ ఇండియా'గా పేరొందిన బొల్లారం ప్రాంతానికి సంబంధించి తీసుకున్న నిర?యాలపై కూడా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి డీజీపీ ద ృష్టిని తీసుకెళ్లారు,బొల్లారం పోలీస్ సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌ను రద్దు చేసి, మొత్తం డివిజన్‌ను అమీన్ పూర్ పోలీస్ సర్కిల్ పరిధిలోకి చేర్చడం వల్ల స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి పరిశ్రమలు పెద్ద సంఖ్యలో బొల్లారం పరిధిలో పనిచేస్తున్నాయని గుర్తు చేశారు.
ఇప్పటికే బొల్లారం ప్రాంతంలో 17 వేల చదరపు అడుగుల విస్తీర?ంతో నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో అక్కడి పోలీస్ స్టేషన్‌ను యథావిధిగా కొనసాగించడం సమంజసమని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, పరిశ్రమల రక్షణ కోణంలో ఈ నిర?యం అత్యంత కీలకమని పేర్కొన్నారు.
పటాన్ చెరు కేంద్రంగా పనిచేసిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ విభజన ప్రక్రియలో ఇస్నాపూర్ పరిధిలోకి వెళ్లిపోయిందని, దీని వల్ల పటాన్ చెరు పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ కష్టతరంగా మారుతుందని ఎమ్మెల్యే తెలిపారు. భారీ వాహనాలు, పరిశ్రమల ట్రాన్స్‌పోర్ట్, నిత్యం పెరుగుతున్న వాహన రద్దీ ద ృష్ట్యా పటాన్ చెరు కేంద్రంగా నూతన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని డీజీపీని కోరారు.
ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి చేసిన విజ్ఞప్తులకు డీజీపీ శివధర్‌రెడ్డి సానుకూలంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, పోలీస్ పరిపాలన మరింత సమర్థవంతంగా ఉండేలా త్వరలోనే సంబంధిత అంశాలపై సానుకూల నిర?యాలు తీసుకుంటామని డీజీపీ హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు.



## మహిళల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం సర్పంచ్ సంగమేశ్వర్ పాటిల్

**నారాయణఖేడ్ డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి)**
మహిళల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం అని సర్పంచ్ సంగమేశ్వర్ పాటిల్ తెలిపారు. సంగారెడ్డి జిల్లా మానూర్ మండలంలోని తో ర్నాల గ్రామంలో బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగ సర్పంచ్ సంగమేశ్వర్ పాటిల్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వ%శీ% మహిళ ల సాధికారతపై ద ృష్టి సాధించిందని తెలిపారు. ఈ క్రమంలో వారి మేలు కోసం ప్రత్యేక సంక్షేమ, అభివ ృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. అందుకోసమే తాజాగా 'ఇందిరమ్మ చీరల పంపిణీ'కి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ అంబోజీ, మాజీ సర్పంచ్ సంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున్ పాటిల్, గ్రామ కార్యదర్శి సంగీత,గ్రూప్ లీడర్ నర్సమ్మ,ఉపాధి హామీ మెట్టు కె నర్సింలు, కేకే నర్సింలు, హాఫెజ్, చల్ల నిజె%శీ%దర్ రెడ్డి, హెూటర్ శివరాజ్, సంతోష్ రెడ్డి, గ్రూప్ మహిళలు, గ్రామ పెద్దలు భారీ మొత్తం లో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తుల మరణం బాధాకరం కుటుంబాలను పరామర్శిస్తున్నా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ

**నారాయణఖేడ్ డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా**
నారాయణఖేడ్ మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన అవిటి నర్సింలు, జిన్నా మల్లేష్, జిన్నా మహేష్, లు నర్సాపూర్ గ్రామ శివారులో 3 రోజుల క్రితం రోడ్డు ప్రమాదలో వశాత్తు బైక్ పై నుండి పడి మరణించడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వాళ్లకు దైర్యంగ ఉండాలని, అండగ ఉంటానని తెలిపారు.
ఈ కార్యక్రమం లో సర్పంచ్ హనుమంతు,మాజీ ఎంపీటీసీ శ్రీను పటేల్, మాజీ సర్పంచ్ రవీందర్, గుండు తండా బాపు రావు, నాయకులు దస్తగిర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సౌలభ్యమే ప్రథమం

**-పటాన్ చెరు కేంద్రంగా నూతన ఏసీపీ కార్యాలయం ఏర్పాటు చేయాలి**

**-పోలీస్ స్టేషన్ ల విభజన ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉండాలి.**

**-డీజీపీ శివధర్‌రెడ్డిని కోరిన పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి.**

**-సానుకూలంగా స్పందించిన డీజీపీ.**



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి**
ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా గుర్తింపు పొందిన పటాన్ చెరు నియోజకవర్గంలో పోలీస్ పరిపాలన ప్రజలకు మరింత చేరువ కావాల్సిన అవసరం ఉందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. శరవేగంగా అభివ ృద్ధి చెందుతున్న ఈ ప్రాంతంలో చేపడుతున్న నూతన పోలీస్ స్టేషన్ ల విభజన ప్రక్రియను ప్రజల అవసరాలు, స్థానిక పరిస్థితులు, పరిపాలనా సౌలభ్యాలను ద ృష్టిలో ఉంచుకొని పునఃపరిశీలించాలని రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డిని ఎమ్మెల్యే కోరారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి డీజీపీతో భేటీ అయి కీలక అంశాలను ప్రస్తావించారు.
పటాన్ చెరు నియోజకవర్గం పారిశ్రామిక, వాణిజ్య, నివాస ప్రాంతాల సమూహం తెలంగాణలోనే అత్యంత వేగంగా అభివ ృద్ధి చెందుతున్న నియోజకవర్గంగా ఎదుగుతోంది. వేలాది పరిశ్రమలు, దేశవిదేశీ కంపెనీలు, లక్షలాది కార్మికులు, ఉద్యోగులు ఈ ప్రాంతంలో నివసిస్తూ పనిచేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పోలీస్ వ్యవస్థ ప్రజలకు మరింత సులభంగా అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి డీజీపీ ద ృష్టికి తీసుకెళ్లారు.
ప్రధానంగా పటాన్ చెరు నియోజకవర్గ కేంద్రంగా పనిచేయాల్సిన ఏసీపీ కార్యాలయాన్ని 'ఆర్సీ పురం' పేరుతో రామచంద్రపురం కేంద్రంగా ఏర్పాటు చేయడం వల్ల స్థానిక ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. కేసుల విచారణ, పరిపాలనా పనులు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పటాన్ చెరు ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.
పటాన్ చెరు పట్టణంలో జాతీయ రహదారికి ఆనుకొని ప్రజలందరికీ సులభంగా చేరుకునే విధంగా అత్యాధునిక సౌకర్యాలతో 40 వేల చదరపు అడుగుల విస్తీర?ంలో డీఎస్పీ భవన నిర్మాణానికి ఇటీవలే శంకుస్థాపన జరిగిందని, పనులు వేగంగా కొనసాగుతున్నాయని డీజీపీకి వివరించారు. ఇంత పెద్ద భవనం అందుబాటులో ఉన్న నేపథ్యంలో 'పటాన్ చెరు పేరుతోనే నూతన ఏసీపీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.
అలాగే పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని కొల్లూరు పోలీస్ స్టేషన్‌ను నార్సింగి ఏసీపీ కార్యాలయం పరిధిలోకి చేర్చడంపై ఎమ్మెల్యే అభ్యంతరం తెలిపారు. రామచంద్రపురం ఏసీపీ పరిధిలోని చందానగర్ పోలీస్ స్టేషన్‌కు బదులుగా కొల్లూరు పోలీస్ స్టేషన్‌ను చేర్చితే పరిపాలనా పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని, పోలీస్ వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని సూచించారు. 'మినీ ఇండియా'గా పేరొందిన బొల్లారం ప్రాంతానికి సంబంధించి తీసుకున్న నిర?యాలపై కూడా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి డీజీపీ ద ృష్టిని తీసుకెళ్లారు,బొల్లారం పోలీస్ సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌ను రద్దు చేసి, మొత్తం డివిజన్‌ను అమీన్ పూర్ పోలీస్ సర్కిల్ పరిధిలోకి చేర్చడం వల్ల స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి పరిశ్రమలు పెద్ద సంఖ్యలో బొల్లారం పరిధిలో పనిచేస్తున్నాయని గుర్తు చేశారు. ఇప్పటికే బొల్లారం ప్రాంతంలో 17 వేల చదరపు అడుగుల విస్తీర?ంతో నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో అక్కడి పోలీస్ స్టేషన్‌ను యథావిధిగా కొనసాగించడం సమంజసమని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, పరిశ్రమల రక్షణ కోణంలో ఈ నిర?యం అత్యంత కీలకమని పేర్కొన్నారు.
పటాన్ చెరు కేంద్రంగా పనిచేసిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ విభజన ప్రక్రియలో ఇస్నాపూర్ పరిధిలోకి వెళ్లిపోయిందని, దీని వల్ల పటాన్ చెరు పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ కష్టతరంగా మారుతుందని ఎమ్మెల్యే తెలిపారు. భారీ వాహనాలు, పరిశ్రమల ట్రాన్స్‌పోర్ట్, నిత్యం పెరుగుతున్న వాహన రద్దీ ద ృష్ట్యా పటాన్ చెరు కేంద్రంగా నూతన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని డీజీపీని కోరారు.
ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి చేసిన విజ్ఞప్తులకు డీజీపీ శివధర్‌రెడ్డి సానుకూలంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, పోలీస్ పరిపాలన మరింత సమర్థవంతంగా ఉండేలా త్వరలోనే సంబంధిత అంశాలపై సానుకూల నిర?యాలు తీసుకుంటామని డీజీపీ హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు.



## గ్రామ అభివృద్ధికి షాదుల్ బాబా ఆశీస్సులు ఇవ్వు సర్పంచ్ ప్రతాప్ రెడ్డి

నారాయణఖేడ్ డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలోని తుర్కపల్లి గ్రామ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి షాదుల్ బాబా దర్గాను బుధవారం దర్శించుకున్నారు. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు ప్రతాప్ రెడ్డి సర్పంచ్ గెలవడంతో ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో దర్గా ముక్కును తీర్చుకున్నారు. గ్రామస్తులు సుఖ సంతోషంతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఉద్దేశంతో తన మొక్కును కార్యకర్తల ఆధ్వర్యంలో తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దత్త గౌడ్, మాజీ ఉప సర్పంచ్ సాతిని మల్లేశం, నరసింహారెడ్డి, అంజా గౌడ్, జ్ఞానేశ్వర్,గ్రామ పెద్దలు, ఈదిగ సంబంధించిన పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నేల ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన

### జక్కపల్లి మోడల్ స్కూల్‌లో 'స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాం'



నర్సాపూర్ (ప్రజాజ్యోతి)

విద్యార్థి దశ నుంచే వ్యవసాయంపై మక్కువ పెంచడంతో పాటు, రైతులకు శాస్త్రీయ సాగుపై అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాం' బుధవారం నర్సాపూర్ మండలంలోని జక్కపల్లి మోడల్ స్కూల్‌లో వ్యవసాయ శాఖ మరియు విద్యా శాఖల సమన్వయంతో కార్యక్రమం కొనసాగింది. ఈ పథకంలో భాగంగా విద్యార్థులు తమ సమీప పొలాల నుండి మట్టి నమూనాలను సేకరించి, వాటిని పరీక్షించి ఫలితాలను రైతులకు అందజేయగా, ఏ నేలలో ఏయే పోషకాలు ఉన్నాయి, ఏ పంటకు ఏ రకమైన ఎరువులు వాడాలి అనే విషయం రైతులకు స్పష్టంగా తెలుస్తుంది. ఫలితంగా సాగు ఖర్చు తగ్గి, దిగుబడి పెరిగే అవకాశం ఉంటుందని అధికారులు వివరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కేవీకే తునికి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ నల్కర్, శాస్త్రవేత్త డాక్టర్ ప్రతాపరెడ్డి విద్యార్థులకు ప్రత్యక్షంగా శిక్షణ ఇచ్చారు. పొలంలో మట్టిని ఏ విధంగా సేకరించాలి, నేల స్వభావాన్ని ఎలా గుర్తించాలి అనే అంశాలను వివరించారు. నేటి తరం విద్యార్థులు మట్టి ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండటం దేశ భవిష్యత్తుకు చాలా అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు సంధ్యారాణి, మండల వ్యవసాయ అధికారి దీపిక, వ్యవసాయ విస్తరణ అధికారులు మోహన్, తేజస్విని, పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ, బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత







## న్యాయవాది స్వరూప రాణి



నర్సాపూర్ (ప్రజాజ్యోతి)

పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు కంకణబద్ధులై సమాజానికి స్ఫూర్తినివ్వాలని, అదేవిధంగా బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని లీగల్ సర్వీస్ న్యాయవాది స్వరూప రాణి పిలుపునిచ్చారు. జాతీయ, రాష్ట్ర మరియు మెదక్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాల మేరకు, నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎం. హేమలత మార్గదర్శకత్వంలో.. బుధవారం నర్సాపూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న మండల విద్యాధికారి తారా సింగ్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సాయిరాం, మరియు ప్రధానోపాధ్యాయులు విఠల్ మాట్లాడుతూ.. పర్యావరణ సమతుల్యత కోసం విద్యార్థులు తమ జన్మదినం రోజున కనీసం ఒక మొక్కనైనా నాటాలని కోరారు. ఆ మొక్కలను సంరక్షించి వృక్షాలుగా మార్చితే, అవి ప్రాణవాయువును అందించి మానవ మనుగడకు తోడ్పడతాయని వివరించారు.

### బాల్య వివాహం.. చట్టరీత్యా నేరం

చిన్న వయసులోనే బాలికలకు వివాహాలు చేయడం వల్ల వారి చదువు ఆగిపోవడమే కాకుండా భవిష్యత్తు అంధకారమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఎక్కడైనా ఇటువంటి సంఘటనలు జరిగితే వెంటనే అధికారులకు సమాచారం అందించి, బాలికల విద్యను ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో నర్సాపూర్ బీట్ ఆఫీసర్ గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు సామ్య నాయక్, ఉపాధ్యాయులు, లీగల్ సర్వీస్ సిబ్బంది ఆంజనేయులు, అరుణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్‌లో ద్వితీయ స్థానం

### జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన ప్రభాకర్ గౌడ్‌కు జిల్లా ఎస్పీ సన్మానం



మెదక్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 31 : కరీంనగర్‌లో నిర్వహించిన 12వ రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో మెదక్ జిల్లా పోలీస్ విభాగానికి చెందిన ప్రభాకర్ గౌడ్ ద్వితీయ స్థానం సాధించి, జైపూర్‌లో జరగనున్న జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు అన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ గౌడ్‌ను జిల్లా పోలీస్ కార్యాలయంలో శాలువాతో సన్మానించి మొక్కను అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, విధి నిర్వహణలో నిబద్ధతతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చాటడం అభినందనీయమని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ క్రమశిక్షణ, కఠిన సాధనతో రాష్ట్ర స్థాయి పోటీల్లో మెరుగైన ఫలితాలు సాధించడం ఇతర సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. పోలీస్ విధుల బాధ్యతలతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ క్రీడల్లో ముందుకు సాగడం వల్ల మానసిక, శారీరక దృఢత్వం పెరుగుతుందని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో సాధించిన ఈ విజయం జాతీయ స్థాయిలో మరింత ప్రతిభ కనబర్చేందుకు దోహద పడుతుందని ఎస్పీ ఆశాభావం వ్యక్తం చేశారు. జైపూర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో మెదక్ జిల్లా పోలీస్ విభాగానికి మంచి పేరు తీసుకురావాలని ప్రభాకర్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీ రంగా నాయక్, ఆర్ఐ శైలెందర్, ఎస్‌బీ సీఐ సందీప్ రెడ్డి, అథ్లెటిక్స్ కోచ్ మధుసూధన్, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రభాకర్ గౌడ్‌కు అభినందనలు తెలిపారు.



## నూతన సంవత్సర శాంతి పండగకు వేదిక అవ్వాలి సి ఐ శ్రీనివాస్ రెడ్డి

**నారాయణఖేడ్ డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి)**

నూతన సంవత్సర%శీ% శాంతి పండగకు వేదిక అవ్వాలని నారాయణఖేడ్ సి ఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను ప్రజలు శాంతియుతంగా, క్రమశిక్షణతో జరుపుకోవాలన్నారు. న్యూ ఇయర్ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ అన్ని చర్యలు చేపట్టిందన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపకుండా, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. యువత రోడ్లపై అల్లర్లు, ర్యాలీలు, శబ్ద కాలుష్యం కలిగించే కార్యక్రమాలకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ ధరించడం తప్పనిసరి అన్నారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏవైనా అనుమానాస్పద ఘటనలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. నూతన సంవత్సరం సందర్భంగా అందరూ సుఖశాంతులతో ఆనందంగా వేడుకలు జరుపుకోవాలని తెలిపారు.

## ప్రభుత్వ నిధులతో గ్రామాభివృద్ధి చేస్తా సర్పంచ్ నెల్లి రాజు

**కొల్చారం (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 31 :**

ప్రభుత్వం నుండి నిధులు తీసుకోచ్చి గ్రామాన్ని అభివ ృద్ధి చేస్తానని సర్పంచ్ నెల్లి రాజు స్పష్టం చేశారు. బుధవారం రాంపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నూతన సర్పంచ్ నెల్లి రాజు మాట్లాడుతూ గ్రామ అభివ ృద్ధి లక్ష్యంగా అభివ ృద్ధి కార్యక్రమాలు చెప్పాడుతానన్నారు.

గ్రామ సమస్యలు పరిష్కరించడంలో ముందుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీశైలం, వార్డు సభ్యులు మంగమ్మ , సాయిలు,సునీత,మధు పాల్గొన్నారు.



# ఓటర్ల మ్యాపింగ్ వారం లోపు పూర్తి చేయాలి






**భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి.....**

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**సంగారెడ్డి, డిసెంబర్ 31 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా చేపడుతున్న ఓటర్ల మ్యాపింగ్‌ను వేగవంతం చేసి వారం రోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు.

బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఎన్నికల విభాగపు అ ధి కా ర ు ల తో కలెక్టర్ సమావేశం నిర్వహించి ఓటర్ మ్యాపింగ్ పురోగతి, భూభారతి దరఖాస్తుల స్థితిగతులనుసమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ నిరీ?త గడువులోగా పూర్తి చేయాలని,

బి ఎల్వోలు, బిఎల్వో సూపర్వైజర్ల సమన్వయంతో ఫీల్డ్ స్థాయిలో ఓటర్ మ్యాపింగ్ వేగవంతం చేయాలని సూచించారు.ఏ ఈ ఆర్ ఓ వారిగా రోజువారీ పురోగతి నివేదికలు తీసుకొని రెగ్యులర్‌గా సమీక్షించాలని ఆర్డీవోలకు సూచించారు. జాప్యం జరగకుండా వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించాలని తహసిల్దార్లకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చొరవ చూపాలన్నారు. పూర్తి పారదర్శకంగా భూభారతి చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.

ఈ సమీక్షా సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాధురి, సబ్ కలెక్టర్ ఉమా హారతి, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు, ఎన్నికల విభాగపు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతోనే చెరువు కబ్జా...




**- ప్రభుత్వ ఆదేశాల ధిక్కరిస్తున్న ఇరిగేషన్ అధికారులు...**

**గత ప్రభుత్వంలోనే చెరువు కబ్జా అయిన పట్టించుకోని వైనం ఇరిగేషన్ అధికారుల ద**

**- ఇరిగేషన్ అధికారులపై చర్యలు చేపడితే కుంభకోణం బయటకు వస్తది-**

మనోహరాబాద్, డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి )చెరువులోకి వెళ్లకుండా అడ్డగా గతం ఇరిగేషన్ అధికారి పనిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు గేట్ పెట్టి బఫర్ జోన్లో గేట్ ఏర్పాటు చేసి కబ్జాలకు పాల్పడుతోంది ఓ పరిశ్రమ..

వివరాల ప్రకారం మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పల్లి చెరువు బఫర్ జోన్లో ఎవరు వెళ్లకుండా కంచె తో పాటు గేట్ పెట్టి నియో సీడ్ పరిశ్రమ ఈ ఘాతుకానికి పాల్పడింది.విషయం తెలుసుకున్న గ్రామ పంచాయతీ పాలకవర్గం బుధవారం నాడు కార్యదర్శి రమేష్ సర్పంచి కందల రాజా నరసింహ పాలకవర్గ సభ్యులు గ్రామస్థులతో కలిసి అక్కడికి వెళ్లి ఆందోళన చేపట్టారు. ఈఓ నోటీస్ కూడా జారీ చేశారు. వెంటనే అడ్డుగా ఏర్పాటు చేసిన గేట్ ను అలాగే ఫెన్సింగ్ కంచెను ను తొలగించాలని డిమాండ్ చేశారు.ఇంతకు ముందు కూడా ఈ పరిశ్రమ బఫర్ జోన్లో రోడ్డు వేశారని అప్పుడు కూడా ఆందోళన చేయడంతో తొలగించారని అన్నారు. మత్స్యకారులకు చేపలు పట్టుకాకుండా పశువులు నీరు తాగకుండా చెరువులోకి వెళ్లకుండా ఇలా చేయడం పై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే తొలగించి కటినా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ విషయంపై ఇరిగేషన్ ఏఈ విజయ్ ను వివరణ కోరగా బఫర్ జోన్లో గేట్ పెట్టడం నిజమని వెంటనే తొలగించాలని నోటీస్ ఇచ్చామని అన్నారు.లేకపోతే చట్టరీత్య పరిశ్రమపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఉప సర్పంచ్ రామ్ రెడ్డి,పాలకవర్గ సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.



## మొగుడంపల్లి మండలంలోనీ పాఠశాలల ఆకస్మిక జిల్లా అధికారుల తనిఖీ

జహీరాబాద్, డిసెంబర్ 31( ప్రజా జ్యోతి న్యూస్ )ప్రాథమిక పాఠశాల ఖా%శీ%జమల్ పూర్ మరియు గోడిగ్యార్ పల్లి పాఠశాలలో బుధవారం జిల్లా ఇన్స్పెక్షన్ టీం అధికారులు, జిల్లా నోడల్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, జిల్లా టీం మెంబర్స్ యం,డి వాహబోదీన్, నిమ్మల కిష్టయ్య, పాఠశాలలకు అకస్మాత్తుగా వెళ్లి రికార్డులు తనిఖీ చేయడం జరిగింది. పాఠశాలలకు సంబంధించిన ప్రశ్న పత్రాలు, ఎఫ్. ఎల్. ఎన్. సి. సి. ఇ. పేరెంట్స్ మీటింగ్, మధ్యాహ్న భోజన%శీ%, టాయిలెట్స్, పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ప్రగతి నమోదు రికార్డులను, తరగతి ఉపాధ్యాయుల పరిశీలన, తరగతి టీ. ఎల్, యం లకు సంబంధించిన రికార్డులను క్షుణ?ంగా తనిఖీ చేయడం జరిగింది. వివిధ పాఠశాల విద్యార్థులు ఇంగ్లీష్, తెలుగులో కొంతమంది విద్యార్థులు ధారాళంగా చదవడం, గణితం లో చతుర్విధ ప్రక్రియలు చేయడంలో విద్యార్థులు ప్రతిభ కనబరిచారని, జిల్లా ఇన్స్పెక్షన్ టీం అధికారులు సంతృప్తి వ్యక్తపరిచారు. వివిధ పాఠశాలల ద్వార్థుల ప్రగతి నమోదు రికార్డులను, తరగతి ఉపాధ్యాయుల పరిశీలన, తరగతి టీ. ఎల్, యం లకు సంబంధించిన రికార్డులను క్షుణ?ంగా తనిఖీ చేయడం జరిగింది. వివిధ పాఠశాల విద్యార్థులు ఇంగ్లీష్, తెలుగులో కొంతమంది విద్యార్థులు ధారాళంగా చదవడం, గణితం లో చతుర్విధ ప్రక్రియలు చేయడంలో విద్యార్థులు ప్రతిభ కనబరిచారని, జిల్లా ఇన్స్పెక్షన్ టీం అధికారులు సంతృప్తి వ్యక్తపరిచారు. వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జిల్లా ఇన్స్పెక్షన్ టీం అధికారులు, ౯, మధ్యాహ్న భోజన%శీ%, టాయిలెట్స్, పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ప్రగతి నమోదు రికార్డులను, తరగతి ఉపాధ్యాయుల పరిశీలన, తరగతి టీ. ఎల్, యం లకు సంబంధించిన రికార్డులను క్షుణ?ంగా తనిఖీ చేయడం జరిగింది. వివిధ పాఠశాల విద్యార్థులు ఇంగ్లీష్, తెలుగులో కొంతమంది విద్యార్థులు ధారాళంగా చదవడం, గణితం లో చతుర్విధ ప్రక్రియలు చేయడంలో విద్యార్థులు ప్రతిభ కనబరిచారని, జిల్లా ఇన్స్పెక్షన్ టీం అధికారులు సంతృప్తి వ్యక్తపరిచారు. వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జిల్లా ఇన్స్పెక్షన్ టీం అధికారులు, తరగతి గదిలో టీ.ఎల్.ఎమ్ ప్రదర్శించి, హ్యాండ్ బుక్ ను ఉపయోగించి బోధించాలని, తాగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.

## జిల్లాలో యూరియా స్టాక్ సమృద్ధిగా ఉంది

సంగారెడ్డి, డిసెంబర్ 31, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- జిల్లాలో యూరియాపూర్తిస్థాయిలోసరిపడా స్టాక్ అందుబాటులో ఉందని, రైతులు ఎటువంటి ఆందోళనకు గురి కావద్దని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. జిల్లాలోని అన్ని %ాూజా% సొసైటీలు, సహకార సంఘాలు, అగ్రో కేంద్రాలు, %నాూజా, ఐజమీూ% కేంద్రాలు మరియు ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా సరిపడా స్టాక్ అందుబాటులో ఉందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 4,598 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని అందులో సహకార సంఘాల వద్ద 312 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్లు వద్ద 621 మెట్రిక్ టన్నులు, మార్క్ఫెడ్ బఫర్ స్టాక్ 3,665 మెట్రిక్ టన్నులు యూరియా స్టాక్ అందుబాటులో ఉందని పేర్కొన్నారు. యూరియా సరఫరా విడతల వారీగా నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు.

# గ్గారెడ్డి స్వగృహం లో కన్నుల పండువగా గా సత్యనారాయణ స్వామి కథ, అయ్యప్ప మహా పడి పూజ

### పూజలో పాల్గొన్న దంపతులు జయా-గుణ., దత్తు, జగ్గారెడ్డి, నిర్మల

### ప్రతీ ఏటా డిసెంబర్ 31 న జగ్గారెడ్డి స్వగృహం లో ఆనవాయితీగా సత్యనారాయణ స్వామి కథ, అయ్యప్ప మహా పడి పూజ

### పెద్ద ఎత్తున పాల్గొన్న అయ్యప్ప స్వాములు, భక్తులు, నాయకులు, కార్యకర్తలు

సంగారెడ్డి , డిసెంబర్ 31, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- ... సంగారెడ్డి పట్టణం లోని రామ్ నగర్ రామ్ మందిర్ వద్ద జగ్గారెడ్డి స్వగృహం లో సత్యనారాయణ కథ, అయ్యప్ప మహా పడి పూజ ఘనంగా జరిగాయి. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ప్రతీ ఏటా డిసెంబర్ 31 న ఆనవాయితీగా ఈ పూజలను జగ్గారెడ్డి నిర్వహిస్తుంటారు. ప్రతీఏడు మాదిరిగానే ఈ సారి సైతం ఈ పూజలు కన్నుల పండుగ గా జరిగాయి. ఉదయం 10 గంటలకు సత్యనారాయణ స్వామి కథ తో ప్రారంభమయ్యే ఈ పూజ కార్యక్రమాల్లో మధ్యాహ్నం అయ్యప్ప పూజ, సాయంత్రం మొదలుకుని అర్ధరాత్రి వరకు మహా పడి పూజా కార్యక్రమాలు ఉంటాయి. ఈసారి ప్రత్యేకంగా మధ్యాహ్నం యోగిని పుష్పార్చన, రుద్రాభిషేకాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ భజన బృందాల చే ఏర్పాటు చేసిన భజనలు భక్తులను అలరించాయి. ఈ





పూజా కార్యక్రమాల్లో జగ్గారెడ్డి కుమార్తె , అల్లుడు జయా- గుణ లతో పాటు కుమారుడు దత్తు, జగ్గారెడ్డి, నిర్మల పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో న్యాయ విజ్ఞాన సదస్సు... న్యాయ మూర్తి మందని శ్రీధర్.



కల్హేర్. 31. డిసెంబర్ ప్రజా జ్యోతి సమాజంలో జరుగుతున్న మంచి చెడులు సంఘటనలపై విద్యార్థులకు చైతన్యం కలిగించడానికి న్యాయ సదస్సు అవశ్యకతపై అవగాహన కల్పించాలి. సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవిస్తూ, నేర రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని జూనియర్ సివిల్ జడ్జ్, ప్రథమ శ్రేణి న్యాయవాది గౌరవ శ్రీ శ్రీధర్ మంథాని గారు అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాయణఖేడ్లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉత్తమ సమాజ నిర్మాణంలో నేటి విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని, అందుకోసం చిన్నతనం నుంచే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. సమాజంలో డ్రంక్ అండ్ డ్రైవ్, డ్రగ్స్, సోషల్ మీడియా దుర్వినియోగం, సైబర్ క్రైమ్, ఈవ్ టీజింగ్, వరకట్న వేధింపులు వంటి నేరాలు పెరుగుతున్నాయని, వీటి బారిన పడకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రతి విద్యార్థి తన జీవితంలో ఉన్నత లక్ష్యాలు సాధించడమే కాకుండా, తల్లిదండ్రుల ఆశయాల సాధనకు, సమాజ శ్రేయస్సుకు, నేర రహిత సమాజ నిర్మాణానికి ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మన్మధ కిషోర్, ఉపాధ్యాయులు రాజశేఖర్, చంద్రశేఖర్ ఆచార్య, హమీద్, జైపాల్ రెడ్డి, సంగ్రామ, భీమ్రావ్ తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడిగా సంతోష్ ఎన్నిక

### వెలువెత్తిన గ్రామస్తుల సన్మానం...

### కొండాపూర్ గ్రామ కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు కావడంతో సంతోషిస్తున్న గ్రామస్తులు

**మనోహరాబాద్, డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి)**
మెదక్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన కొండాపూర్ గ్రామ కార్యదర్శి సంతోష్ ను గ్రామస్తులు శాలువాలతో సన్మానించి సత్కరించారు. ముఖ్య నాయకుడు కొత్తిమీర నవీన్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ నూకల వెంకటేష్ యాదవ్, వీరితోపాటు గ్రామ ప్రజలు మా గ్రామ కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు కావడంతో ఎంత సంతోషమని కొండాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శులు కొనియాడారు. దీంతోపాటు బుధవారం, పంచాయతీ కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు సంతోష్ ను, శాలువాలతో సన్మానించారు. మాజీ ఉపసర్పంచ్ నవీన్ యాదవ్ మాట్లాడుతూ గ్రామానికి ఎల్లవేళలా ఉంటున్న కార్యదర్శి సంతోష్, ముస్ముందు కూడా గ్రామ ప్రజలకు ఇలవేల అందుబాటులో ఉండి సేవర్ అందించాలని వారు కోరారు. జిల్లా అధ్యక్షుడైన కొండాపూర్ కార్యదర్శి సంతోష్, అభినందనలు తెలుపుతూ అందుబాటులో ఉంటూ సేవలందించాలని కోరారు.

### హక్కుల కోసం పోరాడుతూ విధులు సక్రమంగా నిర్వహిస్తాం ట్రేస జిల్లా అధ్యక్షులు గంగాధర్ రావు ప్రధాన కార్యదర్శి మన్నె కిరణ్ కుమార్

నారాయణఖేడ్ డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి) హక్కుల కోసం పోరాడుతూ విధులు సక్రమంగా నిర్వహిస్తాం అని ట్రేస జిల్లా అధ్యక్షులు గంగాధర్ రావు జిల్లా ట్రెస ప్రధాన కార్యదర్శి మన్నె కిరణ్ కుమార్ సంయుక్తంగా పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ట్రేసా ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా గ్రామ పాలన అధికారుల సంఘం, (జిపిఓస్ యూనియన్) ఏకగ్రీవంగాబుధవారం ఎన్నుకోవడం జరిగిందన్నారు.
ఇందులో భాగంగా ట్రేస జిల్లా అధ్యక్షులు గంగాధర్ రావు, ట్రేస జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నె కిరణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు ఆకుల వీరేశం, మాజీ విఆర్ఓల సంఘం అధ్యక్షులు రామేశ్వర రావు, జిల్లా జిపియుల సమక్షంలో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గంగాధర్ రావు జిల్లా ట్రెస ప్రధాన కార్యదర్శి మన్నె కిరణ్ కుమార్ సంయుక్తంగా పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ట్రేసా ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా గ్రామ పాలన అధికారుల సంఘం, (జిపిఓస్ యూనియన్) ఏకగ్రీవంగాబుధవారం ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ట్రేస జిల్లా అధ్యక్షులు గంగాధర్ రావు, ట్రేస జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నె కిరణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు ఆకుల వీరేశం, మాజీ విఆర్ఓల సంఘం గంగాధర్ రావు జిల్లా ట్రెస ప్రధాన కార్యదర్శి మన్నె కిరణ్ కుమార్ సంయుక్తంగా పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ట్రేసా ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా గ్రామ పాలన అధికారుల సంఘం, (జిపిఓస్ యూనియన్) ఏకగ్రీవంగాబుధవారం ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా ట్రేస జిల్లా అధ్యక్షులు గంగాధర్ రావు, ట్రేస జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నె కిరణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు ఆకుల వీరేశం, మాజీ విఆర్ఓల సంఘంధ్యక్షులు అంజన్

# మంచి అధికారులే మండలానికి బలం

### బీఆర్ఎస్ నాయకులు

శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 31: మెదక్ జిల్లా శివ్వంపేట మండల తహసిల్దార్ కమలాద్రి,స్థానిక ఎస్సై మధుకర్ రెడ్డిని బుధవారం మండల పరిధిలోని దొంతి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి నీరుడి బాబు,వార్డు సభ్యులు ముద్దుల బిక్షపతి మమత,మంగలి రమేష్,తుడుం రాములు,పిట్ల క ృష?,సోమగారి రమేష్ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,వార్డు సభ్యులు బుద్దుల మమత బిక్షపతి మాట్లాడుతూ,రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారంలో గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలకు పూర్తి సహకారం అందించాలని తహసిల్దార్ కమలాద్రిని కోరారు.అలాగే శాంతి భద్రతల పరిరక్షణలో స్థానిక ఎస్సై మధుకర్ రెడ్డి నిరంతరం సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.



మంచి అధికారులు శివ్వంపేట మండలంలో ఉండటం శుభ పరిణామమని ఆమె అభిప్రాయపడ్డారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అధిక శాతం గ్రామపంచాయతీలలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులే విజయం సాధించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు.

# ఆంగ్ల కొత్త సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలి.

### హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ సెల్ డాక్టర్ డిగ్గే బాబు

కల్హే ర్.నారాయణఖేడ్, డిసెంబర్ 31:. ట(ప్రజా జ్యోతి)
ఆంగ్ల కొత్త సంవత్సర వేడుకలను ప్రజలు సంతోషంగా, శాంతియుతంగా జరుపుకోవాలని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో ఆశ, ఆనందం, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. సమాజంలో పరస్పర గౌరవం, సహనం పెంపొందేలా వేడుకలు జరగాలని, చట్టాలను గౌరవిస్తూ ప్రజా శాంతి భద్రతలకు భంగం కలగకుండా సంబరాలు నిర్వహించుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తూ ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని ఆయన కోరారు. అలాగే నూతన సంవత్సరం అందరికీ ఆరోగ్యం, శాంతి, సమృద్ధి కలిగించాలని ఆకాంక్షిస్తూ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# బుచ్చమ్మ అంత్యక్రియలకు ఆర్థిక సాయం

### -ఎన్నికల హామీ నెరవేర్చిన సర్పంచ్ సునిత మహిపాల్

**అందోలు, డిసెంబర్31, (ప్రజాజ్యోతి):**
అందోల్ మండలం కన్సాన్ పల్లి గ్రామంలో కాడెం బుచ్చమ్మ(87) బుధవారం మధ్యాహ్నం అకాల మరణం చెందగా బుచ్చమ్మ అంత్యక్రియల కోసం గ్రామ సర్పంచ్ సునిత మహిపాల్ సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బుచ్చమ్మ కుటుంబ సభ్యులకు రూ. 6000 ఆర్థిక సాయం అందజేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునిత మహిపాల్ బుచ్చమ్మ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ పెద్దను కోల్పోవడం బాధాకరం అన్నారు. బుచ్చమ్మ కుటుంబీకులను కలిసి తమ సానుభూతిని తెలిపిన వారిలో సునిత



